# యాదగిరీశుడికి లక్ష పుష్పార్చన

**● శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్లకు నిత్యోత్సవాలు**

యాదగిరిగుట్ట, నవంబర్ 23 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో గురువారం కార్తీక మాసం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని లక్ష పుష్పార్చనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు సహస్రనామ పఠనాలతో పూజలు జరిపారు. సుమారు రెండు గంటల పాటు కొనసాగించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారికి మేల్కొలిపి తిరువారాధన నిర్వహించారు. నిజాభిషేకం, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా జరిపారు. కల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. పాత గుట్టలో ఆర్జిత పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. కొండపై వేంచేసి ఉన్న పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామికి అభిషేక పర్వాలు జరిపారు. స్వామివారిని సుమారు 16 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ.26,76,854 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత తెలిపారు.


స్వామి, అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు


మోటకొండూర్ : కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# బీఆర్ఎస్ గెలుపు కోసం కదం తొక్కాలి

**● డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ● బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

మోటకొండూర్, నవంబర్ 23 : ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కదంతొక్కాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాటూరు మధిర గ్రామ పరిధిలోని చాకంపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు గురువారం కాటేపల్లిలో గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్, మాటూరు సర్పంచ్ పోతిరెడ్డి స్వప్నాస్కైలాబ్‌రెడ్డి, కాటేపల్లి సర్పంచ్ మంత్రి రాజు, మాటూరు గ్రామశాఖ అధ్యక్షుడు ఆకుల స్వామి, చాకంపల్లి అధ్యక్షుడు బొక్క నాగిరెడ్డి, నాయకులు యంపల్ల నర్సిరెడ్డి, మహేశ్, మల్లేశ్, సాయిబాబా, విజయ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని గొల్లగూడేనికి చెందిన మారగోని శ్రీధర్‌గౌడ్‌తో పాటు రామోజీనాయక్‌తండాకు చెందిన గూగులోతు సీతారాం, బానోతురెడ్డి, నరేందర్, భిక్షపతి, నంద, మోతీరాం, మరో 50మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు గురువారం యాదగిరిగుట్టలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, జడ్పీ వైస్‌చైర్మన్ ధనావత్ బీకునాయక్ పాల్గొన్నారు.

## దళితులను ఉన్నత స్థానంలో చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష


ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన దళితులు

ఆలేరు, నవంబర్ 23 : దళితులు ఉన్నత స్థానంలో స్థిరపడితే చూడలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో మహా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసగల్ల రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దళితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు దళిత బంధు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. దళితులందరూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉన్నారని, రానున్న రోజుల్లో వారి సంక్షేమానికి మరింత కట్టుబడి ఉంటామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, దళిత నాయకులు పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్య నోరు అదుపులో పెట్టుకో

**● బూడిద భిక్షమయ్యగౌడ్‌కు క్షమాపణ చెప్పాలి**
**● బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు**

రాజాపేట, నవంబర్ 23 : కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల అయిలయ్య నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌పై చేసిన అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని దూదివెంకటాపురంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీర్ల అయిలయ్య కులాల పేరు చెప్పి లబ్ధి పొందాలని చూస్తున్నాడని, ఆలేరు ప్రజల ఆశీర్వదం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికే ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు పల్లెపాటి సత్యనారాయణ, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జెల్ల భిక్షపతిగౌడ్, సర్పంచ్ వస్పరి ధనలక్ష్మివిష్ణు, మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్‌గౌడ్, నాయకులు కటకం స్వామి, నేరోళ్ల మల్లేశ్, నర్సింగరావు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు


మోటకొండూర్ : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కుమార్తె అంజనీరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య


యాదగిరిగుట్ట : మైలారీగూడెంలో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి

## గడప గడపకూ బీఆర్ఎస్ శ్రేణులు

యాదగిరిగుట్ట, నవంబర్ 23 : ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత హామీలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను తెలియజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.


ఆలేరు రూరల్ : కొలనుపాకలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


ఆత్మకూరు(ఎం)లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తుర్కపల్లి : దత్తాయపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ కర్ణాకర్


తుర్కపల్లి : పెద్దతండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


రాజాపేట : బేగంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సీ విజిల్ కంట్రోల్ రూమ్ పరిశీలన


కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకుడు సీఎన్ మహేశ్వరన్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 23 : భువనగిరిలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సీ విజిల్ కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకుడు సీఎన్ మహేశ్వరన్ గురువారం పరిశీలించారు. 1950 టోల్ ఫ్రీ నంబర్లకు వచ్చిన ఫిర్యాదులను, వాటిని పరిష్కరించిన తీరును, రిజిష్టర్ల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైవల్, వీడియో వీవింగ్ టీముల ట్రాకింగ్, కంట్రోల్ రూమ్ సందర్శించారు.